RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 57 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 మంగళవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరతున్న వేళ

- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి





కందుకూరు,మే 19(నగర నిజం) : కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరతున్న వేళ అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.సోమవారం కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొని అనంతరం నిర్వహించిన విలేఖరులు సమావేశంలో కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల నుండి మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని పేదలు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయిందని,గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో కందుకూరు మండలంలో మచ్చుకైనా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని ఆయన విమర్శించారు.ఇంతకంటే బిఆర్ఎస్ అసమర్థత ఏముంటుంది అని అన్నారు. మిగులు ఆదాయం వున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల రాష్ట్రంగా మార్చినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కృషితో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు.కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో పేదోళ్ళ సొంత ఇంటి కల నెరవేరుతున్న వేళ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో ఇళ్ళ నిర్మాణపై అవగాహన కల్పించి పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెవులపల్లి కృష్ణ,మలగల విజయ్,కొంతం యుగెందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.వెంకటేష్, నవీన్ గౌడ్,కుమార్,రాజశేఖర్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పులిమామిడిలో ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





కందుకూరు,మే 19(నగర నిజం) : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ శ్రీ బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి,శివ పరివారం, రామ పరివారం,ఆంజనేయస్వామి, నవగ్రహాలు,జీవ,ధ్వజస్తంభం,దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ మహోత్సవంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే మాజీమంత్రి పట్లొల్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు.దేవతల ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖశాంతులతో నిండుగా వర్ధిల్లాలని ఆమె అభిలాషించారు.గ్రామాల్లో ఆలయాలు ఉన్నప్పటికీ ప్రజలు నేటికీ దేవాలయంలోకి వెళ్లకుండా పూజలు నిర్వహించకుండా ఉండడం మంచిది కాదని ఆమె ప్రజలకు హితవు పలికారు.ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాలకు ప్రజలు అనునిత్యం దేవతామూర్తులను దర్శించుకొని వేద పండితుల ఆశీర్వచనాలను పొందాలని ఆమె పిలుపునిచ్చారు.ధూప దీప నైవేద్యాలకు దేవతామూర్తులు నోచుకోకుండా ఉంటే గ్రామాలకు ఎంతో అరిష్టం పడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు దేవాలయాలకు వెళ్లి నిత్యం పూజలు చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనేగౌని అంజయ్య గౌడ్,, మాజీ వైస్ ఎంపిపి సంధ్య దామోదర్ గౌడ్,మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు సామ ప్రకాష్ రెడ్డి, పురిమామిడి మాజీ సర్పంచ్ పాండుగౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు గ్రామ ప్రముఖులు,భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





## సచివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సన్మానించిన గద్దె విజయనేత



బి.యన్ రెడ్డి నగర్ మే 19(నగర నిజం) : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లోని సచివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నిక కావడం జరిగింది.దీనిలో భాగంగా ప్రెసిడెంట్, నూతన కార్యవర్గ సభ్యులను గద్దె విజయ్ నేత (బి.ఎన్.రెడ్డి డివిజన్ టిడిపి అభ్యర్థి) , శ్రీధర్ శాలువాతో సన్మానించారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి దోహదపడాలని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ నగర్ అధ్యక్షులు పింగాలి సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, కోశాధికారి రవికుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సూర్యనారాయణ, కల్చరల్ సెక్రటరీ హరీష్, ఈసీ మెంబర్లు సుధీర్, హరి గోపాల్, నరసింహారెడ్డి, ఎమ్మెస్సార్ మూర్తి, రవికుమార్, మాజీ అధ్యక్షుడు కుర్మా రావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు కామ్రేడ్ ' సుందరయ్య '

- సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్
- ఘనంగా ఆదర్శనేత, సుందరయ్య 40వ వర్ధంతి





ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దేశంలోనే అత్యంత ఆదర్శ నాయకుడని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్ అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, సీపీఐఎం వ్యవస్థాపకులు, స్వాతంత్ర సమరయోధులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో సీపీఐ(ఎం) శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ సుందరయ్య యొక్క చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ... పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన చిన్నతనంలోనే అంటరానితనం, కుల వివక్షత పైన పోరాటం చేసిన మానవతావాది అని అన్నారు. చదువుకునే రోజుల్లోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా మనిషివేతులకు వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టి అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారన్నారు. తాను ప్రజాప్రతినిధిగా కొనసాగినంత కాలం అటు చట్టసభల్లో ఇటు బయట ప్రజల పక్షాన పోరాడిన నికార్సైన కమ్యూనిస్టు అని కొనియాడారు. అణువణువునా జాతీయభావాల నింపుకొన్న నిజమైన దేశభక్తి గల వ్యక్తని అన్నారు. నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న ఈ సందర్భంలో సుందరయ్య లాంటి నేతల అవసరం మరింత అవసరమని అన్నారు. బహుళ జాతి కంపెనీలు రైతుల భూములను ఆక్రమిస్తున్నప్పుడు విదేశీ పెట్టుబడులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నప్పుడు ఆర్థిక శాసనాల పేరిట మానవ హక్కులు విడిచిపెడుతున్నప్పుడు సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఎంతో బలం ఇస్తుందన్నారు. ఎదురు తిరిగే తెగవనిస్తుందని అన్నారు. నేడు ప్రపంచీకరణలో నలిగిపోతున్న స్థానిక జీవన విధానాలకు మతోన్మాదంలో మగ్గుతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య ఆశయాలు లక్ష్యాలు స్ఫూర్తి దాయకమని అన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం కమ్యూనిస్టులంతా కృషి చేయాలని, అప్పుడే సుందరయ్యకి నిజమైన నివాళు లర్పించిన వారమవుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు కే అరుణ్ కుమార్, నాయకులు బి శంకరయ్య, మాధవరెడ్డి, అంజయ్య కుమార్, యాకయ్య, నాంపల్లి శంకర్, పరమేష్ శేఖర్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

**• మన్నెగూడలో.....**

తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో సీపీఐ(ఎం) శ్రేణులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అశీర్వాధం, శంకర్, లక్ష్మయ్య, యాదయ్య, చంద్రయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రజావాణికి 119 ఫిర్యాదులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 19 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రజావాణిలో (119) దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఇర్రిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డు, పశు సంవర్ధక, డీఆర్ డిఓ(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా, అనాజ్ పూర్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"





రంగారెడ్డి / నగరనిజం :రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పర్యావరణ పరిరక్షణపై చైతన్యం,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖతో కలిసి "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అనాజ్ పూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. ఆర్. వి. టి. బాలాజీ నాయక్, మాట్లాడుతూ ు "యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా సాగు ఖర్చులు గణనీయంగా తగ్గివంచుకోవడం తో పాటు రసాయన ఎరువులను నియంత్రిత మోతాదులో వినియోగించడం వలన పంటల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. అంతేకాక, వ్యవసాయనికి సంబంధించిన విత్తనాలు మరియు పురుగుమందులు మొదలయినవి కొన్నప్పుడు రసీదులను సక్రమంగా భద్రపరిస్తే, భవిష్యత్తులో కష్టకాలంలో నష్టపరిహారాన్ని అర్హత పొందవచ్చు" అని పేర్కొన్నారు. ఐ. పల్లవి (వ్యవసాయ అధికారి) మాట్లాడుతూ ు "అవసరానికి మించి రసాయన ఎరువులను వాడకుండ బయోఫెర్టిలైజర్ల వినియోగం ద్వారా నేల తల్లి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇది పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. ప్రతి రైతు తాము చేసే పంటలతో పాటు చెట్ల పెంపకాన్ని కూడా ప్రోత్సహించాలి, దీని వల్ల భూమి పరిరక్షణతో పాటు కార్బన్ శోషణకు కూడా తోడ్పడుతుంది" అని వివరించారు. జి. సాయిరామ్ మరియు డి. వెంకటేశ్వర్లు, (పి. హెచ్. డి. స్కాలర్) అగ్రోనమీ విభాగం, నుండి మాట్లాడుతూ ు "పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా, వర్షపు నీటి సంగ్రహణ పద్ధతులను అమలు చేయడం ద్వారా నీటి వనరుల పరిరక్షణ సాధ్యమవుతుంది. ఇది భవిష్యత్ తరాల కోసం నీటి భద్రతకు మార్గం వేస్తుంది" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఓ.ఎన్.రఘుపతి, రైతులు భూపాల్ రెడ్డి, నరసింహ ముధిరాజ్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 19 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు పకడ్బదిగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. జిల్లా ఇంటర్ నోడల్ అధికారి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండె%శీ%ట్లు,అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా విద్యార్థుల కోసం ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించడానికి సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్ల కోసం సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించినట్లయితే కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో మంచి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రం లోకి సెల్ ఫోన్స్, రిస్ట్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లలకు అనుమతి లేదన్నారు.జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్ లో 2071, ఒకేషనల్ లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా విద్యార్థుల తల్లి దండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళ నుండి హాల్ టిక్కెట్లు పొంద వచ్చునని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ఫ్లైయింగ్ స్క్వాడ్ మెంబర్ కుమార స్వామి, ప్రిన్సిపాళ్ళు సురేశ్వర స్వామి, వెంకటేశ్వర రావు, సీ ఎస్ లు,ఏ సీ ఎస్ లు , డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు,కస్టోడియన్లు, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లు,వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడిగా మహమ్మద్ సమీర్ ఖాన్

- సమీర్ ఖాన్ ను నియమిస్తూ ఆదేశాలు జారీచేసిన టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్
- సమీర్ ఖాన్ ను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, మే 19(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ సమీర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు సమీర్ ఖాన్ ను రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదాల అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ సమీర్ ఖాన్ ను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సోమవారం నాడు మహమ్మద్ సమీర్ ఖాన్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్....రాజేంద్రనగర్ నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడిగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సమీర్ ఖాన్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,2 లక్షల మేర రైతు రుణమాఫీ వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

**• కాంగ్రెస్ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేస్తా - మహమ్మద్ సమీర్ ఖాన్**

తనపై ఎంతో విశ్వాసం ఉంచి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తోపాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మహమ్మద్ సమీర్ ఖాన్ కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ప్రకటించారు. మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టవంతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంతో పాటు దేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు.

# శంషాబాద్‌లో దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

- ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
- సర్వే నంబర్ 318 లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు
- స్థానికుల ఫిర్యాదుతో చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులు








రాజేంద్రనగర్, మే 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో భూ కబ్జాదారులు పరితెగిస్తున్నారు. కాదేది కబ్జాకు అనర్హం అన్న చందంగా ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కర్చీఫ్ వేసేస్తున్నారు. తాజాగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు పక్కనగల లక్షలాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. ఈ మేరకు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించిన అధికారులు.... జేసీబి తో వాటిని భూస్థాపితం చేశారు. వివరాల్లోకి వెళితే....శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి సర్వేనెంబర్ 318 లో సుమారు 11 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. గతంలో ఈ స్థలం పక్కన వెంచర్ చేసిన కొందరు ఈ స్థలాన్ని స్వాహా చేసేందుకు ప్రయత్నించారు. అయితే అలర్ట్ అయిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే ఈ స్థలంలో కొంత భాగాన్ని ఇందిరమ్మ ఇల్లు నమూనా భవన నిర్మాణం కోసం కేటాయించారు. ఇదిలా ఉండగా కొందరు స్థానికులు ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని చక చకా నిర్మాణం పనులు చేపట్టారు. రెవెన్యూ అధికారుల సూచన మేరకే తాము నిర్మాణం చేపడుతున్నట్లు ఆక్రమణదారులు పేర్కొంటుండడం గమనార్హం. ఈ నేపథ్యం లో కాలనీవాసులు ప్రభుత్వ స్థలం కబ్జా వ్యవహారంపై సోమవారం నాడు శంషాబాద్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అలెర్ట్ అయిన రెవెన్యూ అధికారులు..... శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు జేసీబీ సాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

# ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను వేగవంతం చేయాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు
- ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు





ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ24 , ఇతర శాఖలకు %-% 29, మొత్తం 53 దరఖస్తులు అందినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను వేగవంతం చేయాలని, ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో, మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని డీపీఓకు, మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార కమీషనర్ పదవులకు బీసీలు అనర్హులా?

- ఆరుగురు పదవుల్లో ఒక్కటి బీసీలకు ఇవ్వరా... ఇదెక్కడి సామాజిక న్యాయం
- ప్రతి నామినేటెడ్ పోస్టుల్లో 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే
- ఇప్పటికైనా సమాచార కమిషనర్ నియమకలో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి
- బీసీలను అవమానిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హైద్రాబాద్ మే.19.(నగరనిజం న్యూస్) ఇటీవల నియమించిన రాష్ట్ర సమాచార కమిషనర్ నియామకాల్లో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీసీలకు ఒక్కటి కూడా అవకాశం ఇవ్వకుండా,అగ్రకులాలకే సమాచార కమిషనర్ పదవులు కట్టబెట్టడాన్నీ తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణలో జరిగిన కులగనన లెక్కల ప్రకారం ప్రతి నామినేటెడ్ పోస్టులో 56% బీసీలకు వాటా కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారుసోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్,బీసీ మేధావుల వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ ఏం బాగయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమలతో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగనణ చేసి ఎవరి వాటా వారికి ఇస్తామని ఒకవైపు హామీలు గుప్పిస్తూ ఇంకొక వైపు వాటిని అమలు చేయకపోవడం తగదన్నారు రాష్ట్ర సమాచార కమిషనర్ పదవుల భర్తీలో బీసీలను పక్కకు పెట్టడం ఇది రెండు కోట్ల మంది బీసీలను అవమానించడం అవుతుందని ఆయన అన్నారు సమాచార కమిషనర్ లు కావలసిన అన్ని అర్హతలు బీసీలకు ఉన్నప్పటికీ నియమకాల్లో మాత్రం బీసీ కులమే అనర్వహతగా మారిందా అంటూ ఆయన ప్రశ్నించారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకుని బీసీలకు ఖాళీగా ఉన్న మిగతా మూడు సమాచార కమిషనర్ పదవులను బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

**• కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,**

సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు కులగనణ చేసి న్యాయం చేస్తామని పదేపదే చెబుతున్న దరిమిల బీసీలు ప్రభుత్వానికి అండగా ఉన్నారని, కానీ ప్రభుత్వం మాత్రం చీఫ్ సెక్రటరీ నుండి మొదలుకొని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, సమాచార కమిషనర్లు నామినేటెడ్ పోస్టులు తదితర అన్నింటిని అగ్రకుల సామాజిక వర్గాలకు కట్టబెట్టడాన్ని బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, దీనిని అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలు విశ్వాసం పొందాలంటే జనాభా దామాషా ప్రకారం కానీ, లేదా కనీసం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసిన విధంగా 42 శాతం పదవులు ఇవ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఉంధ్యమించక తప్పదని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ మేధావుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, గౌడ జన హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కదారి వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడు

- కందుకూరు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



కందుకూరు,మే19(నగర నిజం) : ఓ యువకుడు అదృష్టమైన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఈ ఘటనకు సంబంధించి కందుకూరు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి కందుకూరు ఎక్స్ రోడ్ లో నివాసముంటున్న పాత్లావత్ బన్సీలాల్ (50) కొన్నేళ్లుగా వ్యాపారం చేసుకుంటూ కుటుంభంతో జీవనం సాగిస్తున్నారు. అకస్మాత్తుగా ఈనెల 17న ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఇంట్లో వారికి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.అదే రోజు రాత్రి 10:30 ప్రాంతంలో బలిసిల్లాల్ కుమారుడు పాత్లావత్ ప్రవీణ్ ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.అట్టి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కందుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదులు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలి

- అక్రమ విద్యుత్ కనెక్షన్ లేకుండా చూడాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రమాదాల నివారణ చర్యలపై సమావేశం



ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఫైర్ ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృతి చెందారు. ఐకానిక్ చార్మినార్ నుండి 100 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉన్న 'గుల్జార్ హౌస్' భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని, దాని ద్వారా 17 మంది మరణించడం చాలా బాధకరమైన విషయమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ పునరావృతం కాకుండా రంగారెడ్డి జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్ ఉన్నట్లయితే వాటి ద్వారా ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టము కలగకుండా ఉండేలా మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులు సమిష్టిగా పని చేస్తూ జిల్లాలో ఎక్కడ అక్రమ విద్యుత్ కనెక్షన్ లేకుండా చూడాలని సూచించారు. అలాంటి కలెక్షన్లు ఏమైనా ఉన్నట్లు గమనించి వాటిని తొలగించాలని, ప్రజలకు వాటి ద్వారా జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి తెలియజేయాలని తెలిపారు. అక్రమ కనెక్షన్ లేకుండా చూడాలని, వారం రోజులపాటు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా చూసి ఎక్కడైన అలాంటి అక్రమ కనెక్షన్లు ఉన్నట్లయితే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, అశుపాత్రులలో, కమర్షియల్ ఏరియాలలో ఫైర్ సేఫ్టీ పాటిస్తున్నారా లేదా కూడా పరిశీలించాలన్నారు. లూజ్ కనెక్షన్ లేకుండా, వైరింగ్ బాగుందా లేదా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదాలు నివారించుటకు సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఫైర్ సేఫ్టీ పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఫైర్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తి.సైదమ్మను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 19, ( నగర నిజం ప్రతినిధి ):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని గొల్లగూడెం కు చెందిన సత్తి.సైదమ్మ ఇటీవల గుండెపోటు కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది గుండె కు స్టంట్ చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కుర్రి. హస్సేన్,యాకయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల తరఫున టీడీ జేఏసీ చైర్మన్గా కలెక్టర్,



ఖమ్మం: మే 19, ( నగర నిజం ప్రతినిధి):నేలకొండపల్లి మండలంలో దివ్యాంగులకు హక్కుగా రావలసిన ఐదు శాతం ఇందిరమ్మ ఇల్లులు కేటాయించలేదని అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కూడా కచ్చితంగా ఐదు శాతం ఇచ్చేలా చూడాలని ఒక్కన్నేలకొండపల్లి మండలమే కాకుండా జిల్లాలో పలు మండలాల్లో కూడా ఇలాగే ఉందని కలెక్టర్ తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా మంగాపురం గ్రామానికి చెందిన తేజావత్తు వెంకటేశ్వర్లు మరియు అతని భార్య కూడా ఇద్దరూ దివ్యాంగులే కానీ వారికి ఇల్లు కేటాయించలేదు ఇట్టి విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది కచ్చితంగా దివ్యాంగులకు న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు





ఖమ్మం: మే 19, ( నగర నిజం బ్యూరో ):కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలిరెడ్డి మనమడు తాళ్ల గురువారెడ్డి –కృష్ణవేణి దంపతుల కుమారుడు శ్రీనివాస్ రెడ్డి వెడ్స్ గౌతమి వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

2, సుజాతనగర్ నందు గుజ్జుల కృష్ణ–లక్ష్మి దంపతుల కుమార్తె సౌమ్య వెడ్స్ బాలకృష్ణ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను, ఆశీర్వదించడం జరిగింది

## పిడుగు పడి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- గద్దెగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ అనే యువకుడు పిడుగుపాటుకు గురై మృతి
- దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి



మే 19, (నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గద్దెగూడెం గ్రామానికి చెందిన బత్తుల కృష్ణయ్య కుమారుడు ఉదయ్ కిరణ్ ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసుదన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుడి ఇంటికి వెళ్లి పరామర్శించిన దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాలా మృతుడు ఉదయ్ కిరణ్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణయ్య,ఎంపిడివో శ్రీనివాసరావు మరియు గుద్దగూడెం గ్రామానికి చెందిన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి రాజకీయం చేయడం మానుకో.. సర్వీస్ చేయడం నేర్చుకో..

- గుల్జార్ హౌస్ లో 17 మంది మృతి చెందటం బాధాకరం
- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ మే 19 (నగరనిజం న్యూస్ ) కిషన్ రెడ్డి రాజకీయం చేయడం మానుకో.. సర్వీస్ చేయడం నేర్చుకోవాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవు పలికారు సోమవారం గాంధి భవన్ లో మేడుయా సమావేశం లో మాట్లాడుతూ గుల్జార్ హౌస్ లో 17 మంది మృతి చెందటం బాధాకరమన్నారు.వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే జిహెచ్ఎంసి అధికారులను అలెర్ట్ చేశారని సీఎం అక్కడికి వెళ్తే అధికారులు డిస్ట్రబ్ అవుతారని ఆలోచన చేశారన్నారు.అందుకే అధికారులు..మంత్రులను అలెర్ట్ చేసి.. సహాయక చర్యలు చేశారు సీఎం రేవంత్ఎంత చేసినా... జరగాల్సిన ప్రాణ నష్టం జరిగిపోయిందిప్రమాదం లో నా సన్నిహితుడి కుటుంబంకూడాఉంది కిషన్ రెడ్డి కూడా వచ్చాడు..బాధ్యత కదా..వచ్చాడుకేంద్రమంత్రి...అవసరం ఐతే ప్రధాని తో మాట్లాడాలి...లేదంటే నేరుగా సీఎం కి ఫోన్ చేసి సూచనలు ఇవ్వచ్చు కిషన్ రెడ్డి ఏం చేయాలి అనేది మానేసి...బురద జల్లే పని చేశారని విమర్శించారు.కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి.. గల్లి లీడర్ గా మాట్లాడారు..బాధ అనిపించింది కిషన్ రెడ్డి ఆ టైప్ కాదు.. కానీ నిన్న అలా చేసి ఉండాల్సింది కాదునాక్కూడా ఆయనతో మంచి పరిచయం అయ్యిందికేటీఆర్ చెప్పి పంపించి ఉంటాడు అని నాకో మిత్రుడు చెప్పారుమోడీ చెప్తే వస్తాడు కానీ... కేటీఆర్ చెప్తే వస్తాడా అని అనుమానం వచ్చింది17 మంది చనిపోవడం సాధారణ విషయం కాదు సీఎం రేవంత్ కి కూడా 17 మంది బతికించాలి అనే ఉంటదిగుజరాత్ లో వంతెన కూలి 140 మంది చనిపోయారు...రాహుల్ గాంధీ ఏమన్నా అన్నాడా అని ప్రశ్నించారు.మోడిని కిషన్ రెడ్డి వచ్చి బురద జల్లాడు. కిషన్ రెడ్డి భారత్ మాత యాత్ర చేశారు..మంచి యాత్ర.కానీ పటాకులు కాలిస్తే ఇద్దరు చనిపోయారు.. ట్యాంక్ బండ్ లో పడి చనిపోయాడు ఓ వ్యక్తి అప్పుడు సిఎం రేవంత్.. అయ్యే పాపం అని వదిలేశాడు కానీ కిషన్ రెడ్డి..ఎందయ్యా ఇది అనలేదు కదా..? సరిదిద్దల్సింది పోయి.. ఇలా విమర్శలు చేయడం ఏంది..? సీఎం కి ఫోన్ చేసి సమస్యలు ఉంటే చెప్పాల్సిందిచర్లపల్లి రైల్వే స్టేషన్ మోడీ ఆన్ లైన్ లో ఓపెన్ చేశారు వర్షం వస్తె రేకులు ఎగిరిపోయాయి సీఎం రేవంత్ విమర్శ చేశాడా..?బాధ్యతగా సీఎం వ్యవహారం చేశారు.. కానీ మీరు బాధ్యత లేకుండా వ్యవహారం చేస్తున్నారని దుయ్యబట్టారు. గుల్జార్ హౌస్ లో ఘటన జరిగిన నిమిషాల్లోనే చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు మంది చనిపోవడం బాధాకరమే.. సీఎం రేవంత్ కూడా వాళ్ళను బతికించే ప్రయత్నం చేశారు సీఎం అక్కడికి వెళ్తే.. జరగాల్సిన సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందనే.. ఫోన్ లోనే ఆదేశాలు ఇచ్చారు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి గా కాకుండా..బాధ్యత లేని లీడర్ గా మాట్లాడినట్టు ఉంది నాకు ఒకరు చెప్పారు...కిషన్ రెడ్డి ఎందుకు అలా మాట్లాడారు అంటే.. ఈ మధ్య కేటీఆర్ ఏం చెప్తే అదే కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారు అని చెప్పాడు.. నాకు విచిత్రం అనిపించింది సీఎం రేవంత్ ఆదేశాలతో డిప్యూటీ సిఎం భట్టి..మంత్రులు పొన్నం.. దామోదర రాజనర్సింహల..ఎంపీ అనిల్ యాదవ్..మేయర్ విజయలక్ష్మి సంఘటన స్థలం నుండి పోస్టుమార్టం అయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు చర్ల పల్లి రైల్వే స్టేషన్ ఈదురు గాలి కే రేకులు పడిపోలేదా..? భారత మాతకు హారతి లో ట్యాంక్ బండ్ లో టపాకాయలు కాల్చితే ముగ్గురు అనుకోకుండా చనిపోతే సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారా..?గుజరాత్ లో బ్రిడ్జి కూలిపోతే 140 మంది చనిపోతే రాహుల్ గాంధీ రాజకీయం చేశారా..? కిషన్ రెడ్డి నీవెందుకు అనుకోకుండా జరిగిన ప్రమాదం పై రాజకీయం చేస్తున్నావు నా సీనియర్ గా నిన్ను గౌరవిస్తా..కిషన్ రెడ్డి తపన ఎంతసేపు...రాజకీయం చేయాలనిఆ ఆలోచన తప్పు..కేటీఆర్ చెప్తే కిషన్ రెడ్డి మాట్లాడారు అని ప్రచారం జరుగుతుంది కిషన్ రెడ్డి విమర్శలు మానుకో... సర్వీస్ చేయడం నేర్చుకోమని జగ్గ రెడ్డి హితవు పలికారు.


## బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆ పార్టీ కి విచ్చిన్న సభలా మారింది

## సామ రామ్మోహన్ రెడ్డి, మీడియా కమిటీ చైర్మన్



హైదరాబాద్ మే 19 (నగరనిజం )బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆ పార్టీ కి విచ్చిన్న సభ లా మారిందని సామ రామ్మోహన్ రెడ్డి, మీడియా కమిటీ చైర్మన్ ఏద్దేవా చేసారు.సోమవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బిఆర్ఎస్ అంటే కేసీఆర్ కి బాపు రాష్ట్ర సమితిఅని,అది కొడుకు కేటీఆర్ కి బిఆర్ఎస్ అంటే బేటా రాష్ట్ర సమితి అయ్యిందని,కవితకు బిఆర్ఎస్ అంటే భేటీ రాష్ట్ర సమితి అయ్యి చివరికి అది హరీష్ రావు కి బిఆర్ఎస్ అంటే బతీజా (మేనల్లుడు) రాష్ట్ర సమితి అయ్యిందన్నారు..%బూా% ఇస్తే కష్టపడతా అన్నట్లు హరీష్ రావు వైఖరి కనిపిస్తుంది.కేటీఆర్ కన్నా హరీష్ రావు కి ఎమ్మెల్యేల మద్దతు ఎక్కువ ఉంది.పార్టీ గద్దమీద పడేందుకు కలసి పోదాం అని కేసీఆర్ కేటీఆర్ కి చెప్పాడు.లోపల ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. బయటకి మంచిగా ఉందాం అనుకుంటున్నారు.అసెంబ్లీ ప్రతిపక్ష నేత పదవి హరీష్ రావు కి ఇస్తే.. రాజకీయ గండంగా భవిష్యత్ లో మారుతాడు అని కెటిఆర్ కి స్పష్టత ఉంది.కేసీఆర్ ఆలే నరేంద్ర నుంచి ఈటెల రాజేంద్ర వరకు పార్టీలో నుంచి ఎవరిని ఎలా బయటకి పంపారో హరీష్ కి తెలుసు.కేటీఆర్ తో హరీష్ రావు సంధి చేసుకుంటే.. హరీష్ రావు కి రాజకీయ భవిష్యత్ ఉండదు.ఒక వేళ ప్రతిపక్ష నేత పదవి ఇస్తే.. బీజేపీ తో చేతులు కలిపి.. కేటీఆర్ రాజకీయ భవిషత్ ఖతం చేస్తాడు.పదేళ్లు జిల్లాలను కుటుంబ సభ్యులు వాటాలు వేసుకొని లూటీ చేశారు.బిఅరెస్ నాయకులు ఎవరి ఉనికి కోసం వారు చదరంగం ఆడుతున్నారుకేసీఆర్ ఫ్యామిలిలో కలహాలు తారస్థాయి కి చేరాయికేటీఆర్ మాటలు నమ్మి హరీష్ వెనక్కి తగ్గితే, ఆయన ఖేల్ ఖతం......హరీష్ కి పోస్ట్ వస్తే కేటీఆర్ ఖతంఎంత కాదన్నా కొడుకు కేటీఆర్ కే తండ్రి సపోర్ట్ చేస్తారుకాంగ్రెస్ ను తిట్టే సాకుతో మామా అత్యంత వైఫల్యం చెందిన అంశాలపై నే హరీష్ రావు మాట్లాడ్తున్నారన్నారు.కాంగ్రెస్ ను తిట్టుకుంటూపదేళ్లు బిఅరెస్ చేసిన వైఫల్యాలను హరీష్ రావు గుర్తు చేస్తూ మామను భద్నామ్ చేస్తున్నారన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



అక్బర్ పేట భూంపల్లి మండలం, మే , 19,(నగరనిజం): మోతె గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో నూతన వధూవరులైన మానస–నరేష్ రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ కార్యక్రమంలో వారితో పాటు అక్బర్ పేట భూంపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి,ఏఎంసీ మాజీ చైర్మన్ చింతల జ్యోతి–కృష్ణ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కైలాసం,మోతే గ్రామం మాజీ సర్పంచ్ కలేరు శ్రీనివాస్,పంజాల శ్రీనివాస్,బాణాల శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సోలిపేట, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



అక్బర్ పేట భూంపల్లి మండలం, మే ,19,(నగర నిజం): చౌదరిపల్లి గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప-కామారాతి మహోత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.ఈ కార్యక్రమంలో వారితో పాటు అక్బర్ పేట భూంపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి,ఏఎంసీ మాజీ చైర్మన్ చింతల జ్యోతి-కృష్ణ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కైలాసం,పంజాల శ్రీనివాస్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, రఘునందన్ రావు



వర్గల్ మండలం, మే,19,(నగర నిజం): మండల కేంద్రంలోని అతి పురాతనమైన దేవాలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవానికి హాజరైనటువంటి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హాజరై రథోత్సవంలో పాల్గొనడం జరిగింది. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వర్గల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి , మాజీ మండల అధ్యక్షులు బాల్రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు ఆరె పెంటయ్య, బిజెపి నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్




దుబ్బాక మండలం, మే ,19,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని తిరుమల గార్డెన్స్ పర్స లత -విశాల్ కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సోలిపేట సతీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వారితో పాటు దుబ్బాక పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్,అక్బర్ పేట భూంపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి,ఏఎంసీ మాజీ చైర్మన్ చింతల జ్యోతి-కృష్ణ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కైలాసం, పార్టీ నాయకులు సంగెం ప్రభాకర్,శ్రీనివాస్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## చౌదర్ పల్లి గ్రామంలో అక్రమ రిజిస్ట్రేషన్




అక్బర్ పేట భూంపల్లి మండలం, మే,19,(నగర నిజం): సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మీడియా మిత్రుల తో చౌదర పల్లి గ్రామంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ ల గురించి వివరిస్తూ దుబ్బాక నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జాపై ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌదర్పల్లిలో గ్రామంలో 294 సర్వే నంబర్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపించారు. గత బీఆర్ఎస్ హయాంలో ఈ అక్రమాలు జరిగాయని, ఎస్సీలకు ఇవ్వాల్సిన భూమిని కొందరు కబ్జా చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విచారణకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మాజీ ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరి రాంరెడ్డి,ఏలూరి కమలాకర్ ,సోలిపేట ప్రసాద్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంగళరావు,సంపత్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రజ్ఞాపూర్ నుండి కొండగట్టుకు పాదయాత్రతో బయలుదేరిన హనుమాన్ స్వాములు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే,19,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ నుండి కొండగట్టు కు పాదయాత్ర చేసినటువంటి స్వాములు వాషింగ్ సెంటర్ భాస్కర్. మాదగారి శివ. రొట్టెల కర్ణాకర్. రొట్టెల కార్తీక్. మరియు వీరికి మార్గమధ్యలో అన్న ప్రసాదాలు అందించిన వడ్డేపల్లి ప్రసాద్ మరియు స్వాములకు సేవ చేసిన కడారి అనిల్ కు ప్రజ్ఞాపూర్ హనుమాన్ భక్త బృందం గురుస్వాములు. మెతుకు నర్సింలు. నాగపురి రమేష్. కడారి ఐలయ్య. వడ్డేపల్లి లక్ష్మణ్. పుట్ట కనకయ్య. ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ జై జై హనుమాన్ సనాతన ధర్మానికి జై. అన్నారు



## శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సోలిపేట మరియు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



తొగుట మండలం, మే , 19,(నగర నిజం): లింగాపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై ,అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు పంచలోహాల పత్రంతో ప్రతిష్ఠించిన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శంషాబాద్‌లో తిరంగా ర్యాలీ

- తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలని హిందుత్వవాదుల పిలుపు
- అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్, కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్టీసీ చౌరస్తా వరకు కొనసాగనున్న తిరంగా ర్యాలీ






రాజేంద్రనగర్, మే 19(నగరనిజం ప్రతినిధి):జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘాతుకం నేపథ్యంలోఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో తిరంగా ర్యాలీని నిర్వహించ తలపెట్టారు. మే 20వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు తలపెట్టిన ఈ తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్క భారతీయుడు పాల్గొనాలని హిందుత్వ వాదులు పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పెహల్ గావ్ లో పర్యాటకులపై మారనకాండ సాగించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ శత్రు దేశానికి వెన్నులో వణుకు పుట్టించింది. ఈ తరుణంలో భారత త్రివిధ దళాలకు మద్దతు ఇస్తూ రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు భారీ తిరంగా ర్యాలీని నిర్వహించాలని హిందుత్వ సంఘాలు నిర్వహించాయి. పార్టీలకు అతీతంగా నిర్వహించే ఈ తిరంగా ర్యాలీలో దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్క భారతీయుడు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. శంషాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా నుండి మొదలుకానున్న తిరంగా ర్యాలీ శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్, కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్టీసీ చౌరస్తా వరకు కొనసాగుతుందని నిర్వాహకులు ప్రకటించారు. భారత త్రివిధ దళాలకు మద్దతుగా నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పాల్గొనాలని హిందుత్వ సంఘాలు పిలుపునిచ్చాయి. తిరంగా ర్యాలీలో పాల్గొనడం ద్వారా భారత త్రివిధ దళాలకు మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

## తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సాఫ్ట్ బాల్ క్రీడలు...

- ముఖ్య అతిథులుగా డిఇఓ రాధాకృష్ణ... ఆర్డిఓ జై చంద్ర రెడ్డి,




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, మే 19 .మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ టోల్ ప్లాజా వద్ద ఉన్న తెలంగాణ గురుకుల పాఠశాలలో సాఫ్టు బాల్ క్రీడా లు నిర్వహించినారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథి అర్ డి ఓ. జయచంద్ర రెడ్డి హాజరైయ్యారు.. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్తా నేతృత్వం లో క్రీడలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ డి ఓ. జయ చంద్రరెడ్డి మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఆరోగ్యానికి మొదటి మెట్టు అని భావించాలి, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అంత ఫిట్ గా ఉన్నారంటే క్రీడలు ఆడడం వలన కావచ్చు అని చమత్కరించారు, నిజంగా క్రీడలు ఆడడంతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, ఆరోగ్యం, ఆయుష్షు ప్రమాణం మెరుగు పడుతుందని తెలిపారు, క్రీడాకారులు అన్ని క్రీడల్లో నైపుణ్యత కలిగి ఉండాలని రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఆడి నంబర్వన్ స్థానం సాధించాలని వారు కితాబిచ్చారు, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, డీఈవో రాధాకృష్ణ, ఇండియన్ క్రీడ విభాగం వైస్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, తెలంగాణ సెక్రెటరీ నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ గౌడ్, శ్యామ్ సుందర్, రాజేందర్, రేణుక మాజీ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ విద్య

- పేద, మధ్యతరగతి విద్యార్థులకు చేయూత
- కోఆర్డినేటర్ చంద్రారెడ్డి..



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, మే 19 పేద మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థుల కోసం ఉన్నత విద్యను అభ్యసించే విధంగా విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ ఇండియా మరియు వి ఎస్ టి ఇండస్ట్రీ వారి సహకారంతో తూప్రాన్ బాయ్స్, గర్ల్స్, పాఠశాలలో కావలసిన వసతులను ఏర్పాటు చేయడం జరిగింది, మరియు బ్రాహ్మణపల్లి కొండాపూర్ పాఠశాలలో విద్య కై ప్రత్యేక గదులను నిర్మించడం ప్రత్యేకంగా మూడు లక్షల నిధులతో నూతన వసతులకు ఏర్పాటు చేశారు, అంతేకాకుండా తూప్రాన్ కొండాపూర్ పాఠశాలలో డిజిటల్ విద్యను ప్రారంభించారు, ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సబ్జెక్టులలో గొప్ప నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందించే బృహత్తర కార్యక్రమానికి విశ్వ ఫౌండేషన్ వారు శ్రీకారం చుట్టారు. ఇందులో పేద, మధ్యతరగతి విద్యార్థులు కావలసిన విద్యతో పాటు తినుటకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారని విశ్వ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ చంద్రారెడ్డి తెలిపారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు

- కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మెదక్ బ్యూరో : నగర నిజం, 19 మే 2025ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు , పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణి దరఖాస్తులు,12ఇందిరమ్మ ఇండ్లు 13, రేషన్ కార్డుకు సంబంధించి-03 ఇతర సమస్యలు -34 మొత్తం 62 ప్రజావాణిద దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారు వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మెదక్ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం..

- మొక్కలు నాటేందుకు అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుకు ఆదేశం.




మెదక్, బ్యూరో/ నగర నిజం 19మే -2025సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమ శాఖల వారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల వారీగా 37 లక్షల మొక్కలు నాటేందుకు ప్రభుత్వ లక్ష్యాలను సూచించడం జరిగిందని పటిష్ట కార్యచరణ తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు . వర్షాలు మొదలైన నాటి నుండే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, అటవీ శాఖ సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఏరియాల వారీగా నర్సరీలో మొక్కలు పెంచి నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత శాఖలకు మొక్కలు అందజేయాలని డిఆర్డిఓ ను ఆదేశించారు. గత సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు చనిపోతే వాటి ప్లేస్ లో కొత్త మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు సమన్వయంతో వనమహోత్సవ కార్యక్రమం జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ భుజంగరావు,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలుకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్

- మొత్తం 5840 విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు
- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం
- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో కలెక్టర్ రాహుల్ రాజ్








మెదక్ బ్యూరో /నగర నిజం, 19 మే -2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్ లను సమయానుకూలంగా నడిపించాలని, ఎలక్ట్రిసిటీ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరా లు ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఉదయం.. మధ్యాహ్నం వేళల్లో ఇంటర్ పరీక్షలు ఉంటాయన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 3,626మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 2,214మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తం 5840 మంది విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22 వ తేదీ నుంచి వచ్చే నెల (జూన్ 1 వ తేదీ) దాకా ఉంటాయన్నారు. ఫస్ట్ ఇయర్ వారికి పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా, సెకండ్ ఇయర్ వారికి 2.30 గంటలకు మొదలై 5.30 గంటల దాకా చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అదనపు ఎస్పీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ హీరో మేకల బాలకృష్ణ ముదిరాజ్‌కు మాతృవియోగం

- అనారోగ్యంతో మృతి చెందిన మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్
- మేకల లలిత కు పలువురు నేతల నివాళి






రాజేంద్రనగర్, మే 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీకి చెందిన ప్రముఖ సినీ నటుడు, హీరో మేకల బాలకృష్ణ ముదిరాజ్ అలియాస్ చిన్న తల్లి మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్.... సోమవారం తెల్లవారుజామున కన్ను సార్. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీకి చెందిన దివంగత మేకల సత్యనారాయణ -మేకల లలిత ముదిరాజ్ దంపతుల కుమారుడు మేకల బాలకృష్ణ ముదిరాజ్ అలియాస్ చిన్న సినీ నటుడిగా కొనసాగుతున్నారు. ఆయన గతంలో తన తండ్రి మేకల సత్యనారాయణ ముదిరాజ్ సమర్పకుడిగా రూపొందిన ప్రేమ పిలుస్తోంది సినిమాలో హీరోగా నటించారు. అయితే మేకల బాలకృష్ణ ముదిరాజ్ తల్లి మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. దీంతో మధురానగర్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యురాలు చేవెళ్ల కవితా ప్రసాద్, బీఆర్ఎస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి,మధురానగర్ కాలనీ అసోసియేషన్ నేతలు జెల్లపల్లి శ్రీనివాస్,జీబీ పాపారాయుడు, న్యాయవాది అమర్నాథ్ రెడ్డి, నామ శేఖర్ గుప్తా, పవన్ కుమార్,ఈదులకంటి నరసింహ గౌడ్,విఠల్, టీ.సత్యనారాయణ (టీఎం టైలర్),కాంగ్రెస్ నేత బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, బీజేపీ నేతలు రాజిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత వీరమల్లు హనుమంతు ముదిరాజ్,వెంకట్ రెడ్డి, బాబు రమేష్,లడ్డు అలియాస్ శివకుమార్ తదితర నేతలు సోమవారం నాడు దివంగత మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ పార్థివ దేహానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ మేరకు మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ దంపతుల కుమారులైన సినీ నటుడు మేకల బాలకృష్ణ ముదిరాజ్ తో పాటు అతని సోదరుడు మేకల పవన్ కుమార్ ముదిరాజ్ కు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పుచ్చలపల్లి సుందరయ్య... జీవితం భావితరాలకు ఆదర్శం

- గొప్ప ఆదర్శనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య
- సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్
- ఇబ్రహీంపట్నంలో కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్ అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో ఆయన యొక్క చిత్రపటానికి సీపీఐ(ఎం) శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.సామెల్ మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ రైతన్న పోరాటయోధులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం భావితరాలకు ఆదర్శనీయమని అన్నారు. సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుండి అంటరానితనం కులవ్యక్ష అసమానతలను సహించేవాడు కాదని అన్నారు. కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన వారి తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరుకు కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక స్పృహ కలిగిన నాయకుడన్నారు. అసమానతలను తొలగించాలని ఆయన తనకు వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచి పెట్టారని తెలిపారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 1936లో వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం వారి యొక్క జీవన విధానం మెరుగుపడాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తన జీవితం మొత్తం కూలీల కోసం పేదల కోసం దేశ ప్రజల కోసం అంకితమిచ్చి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి దేశ ప్రజల కోసం పిల్లల్ని కనకుండా తన జీవితాన్ని దేశానికి అంకితం ఇచ్చాడని గుర్తు చేశారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీలో పని చేసే కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పి.జగన్, ఇబ్రహీంపట్నం సీపీఎం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కమిటీ సభ్యులు ఎర్రుల వీరేషం, యెలామోని స్వప్న, భోజన కార్మికులు శాంతమ్మ, పుష్ప, అనురాధ, జయమ్మ, సుగుణమ్మ, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ' వెన్నెల ఫౌండేషన్ ' సేవలు వెలకట్టలేనివి

- మొబైల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి
- రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు
- విద్యార్థులు సక్సెస్ సాధనకు నిరంతరం కృషి చేయాలి
- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ క్రాంతికార్
- విద్యార్థుల యొక్క నైపుణ్యాలను వెలికి తీయడమే ఫౌండేషన్ లక్ష్యం
- విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం
- వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ అనంగారి భాస్కర్
- విజయవంతంగా ముగిసిన వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపు
- చూపరులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు










ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం) : విద్యార్థులకు వెన్నెల ఫౌండేషన్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు అన్నారు. గత 10 రోజులుగా ఇబ్రహీంపట్నం మండల సమీపంలోని గురుకుల విద్యాపీట్ లో నిర్వహిస్తున్న వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపు సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ క్రాంతికార్, గురుకుల విద్యాపీట్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు మాట్లాడుతూ... ముఖ్యంగా చిన్నపిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లల్లో రకరకాల గేమ్స్ ఆడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలు అవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు. మొబైల్ ఫోన్లకు బానిసలుగా తయారవుతూ తమ విలువైన బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవాటు చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా గత 10 రోజులుగా సమ్మర్ క్యాంపు నిర్వహించి విద్యార్థుల్లో ఒకరకమైన నూతన ఉత్తేజాన్ని నింపిన వెన్నెల ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి సమ్మర్ క్యాంపులు మరిన్ని నిర్వహించాలని కోరారు. వెన్నెల ఫౌండేషన్ కు తప్పకుండా మా ప్రోత్సాహకం ఉంటుందని తెలిపారు. అనంతరం సైకాలజిస్ట్ క్రాంతికార్ మాట్లాడుతూ... విద్యార్థులు సక్సెస్ సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. కృషి, పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడానికి వీలుంటుందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అన్నారు. గత పది రోజులుగా సమ్మర్ క్యాంపులో విద్యార్థిని,విద్యార్థుల్లో సృజనాత్మతను పెంపొందించడం, కొత్త అంశాలపై అవగాహన కల్పించడం, భవిష్యత్ మార్గాలపై ఫోకస్ చేసేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పిల్లలకు మ్యాథ్స్, ఇంగ్లీష్, స్కిల్స్, డ్రాహింగ్, ధ్యాన్స్, మ్యాజిక్, ఆటలు, పాటలు, తదితర అంశాలను కూడా నేర్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 250 కి పైగా విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి రావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వెన్నెల ఫౌండేషన్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిన్నారులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి హిర్యానాయక్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, ఫౌండేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడు ' సుందరయ్య '

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహా
- ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడు సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహ అన్నారు. పేదల పెన్నిధి, ప్రజల మనిషి, స్వాతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట రథసారది కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అల్లంపల్లి నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్యలు మాట్లాడుతూ... సుందరయ్య చిన్నతనంలోనే అసమానతలకు, అంటరానితనానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి 1932లో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి తన ఇంటినుండే పోరాటం మొదలు పెట్టారని అన్నారు. సుందరయ్య అత్యంత నిరాడంబరంగా జీవించిన గొప్ప ఆదర్శ నాయకుడన్నారు. భూస్వాముల కుటుంబంలో జన్మించి సుందర్ రాంరెడ్డిగా ఉన్న తన పేరును తొలగించుకొని సుందరయ్యగా పేరు మార్చుకున్న గొప్ప ఆదర్శ నాయకుడని కొనియాడారు. తన ఆస్తినంతా పేద ప్రజలకు పంచిన గొప్ప త్యాగశీలి అన్నారు. పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుందని ముందే తన భార్య లీలావతితో మాట్లాడి పిల్లలు కాకుండా ఆపరేషన్ చేసుకొని దేశంలో వున్న పేద ప్రజలే తన పిల్లలుగా భావించి తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. అసెంబ్లీకీ, పార్లమెంటుకి సైకిల్ మీద చట్టసభలలో ప్రజా సమస్యలపై పోరాడిన ధీశాలి అని అన్నారు. నేటితరం నాయకులు సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సుందరయ్య స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలన్నారు. సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, అల్లంపల్లి జంగయ్య, చందూనాయక్, మండల కమిటీ సభ్యులు తావునాయక్, వినోద్, లాజర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- యువత సక్రమమైన మార్గంలో నడుచుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు



ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. యువత ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో చెడు వ్యసనాలపై, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్స్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ... యువత శ్రమించి సాదించాల్సిన విజయాలను మరిచి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. మండల పరిసరాలల్లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, గుడుంబా మరే ఇతర మత్తుకు సంబంధించిన వివరాలు గాని, వాటిని రవాణా చేసే వ్యక్తులు గాని ఉన్నట్టు అనుమానం ఉన్న వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. శాంతి,భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్, పేకాటలపై నిఘా ఉంటుందని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు 100 నెంబర్ కు కాల్ చేయాలని పేర్కొన్నారు. అనంతరం మాల్ చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఏసీపీ వెంట సీఐ నంధీశ్వర్ రెడ్డి, ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులున్నారు.

# ఔటర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

- క్రాష్ బారియర్ ను ఢీకొట్టిన కారు
- ప్రమాదంలో కితాబ్అలీ అక్కడికక్కడే మృతి
- ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన






ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. క్రాష్ బారియర్ ను ఢీకొట్టడంతో కారులోకి పది మీటర్ల మేర దూసుకెళ్లిన ప్రమాదంలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ బాలరాజు కథనం ప్రకారం.. బెంగాల్ రాష్ట్రానికి చెందిన కిత్యా అలియాస్ హిలాల్ (35) ఘట్ కేసర్ మండలం నాగారంలోని శిల్పానగర్, విశ్వసాయి బృందావనం అపార్ట్మెంట్ లో నివసిస్తున్నాడు. తుక్కుగూడ సమీపంలోని వివిధ కంపెనీలకు మ్యాన్ పవర్ సప్లయ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే సోమవారం ఉదయం తుక్కుగూడకు వచ్చి తిరిగి నాగారం వైపు కారులో వెళ్తున్నాడు. బొంగ్లూర్ ఎగ్జిట్ 12 వద్దకు రాగానే అతివేగం అజాగ్రత్తగా వాహనం నడుపుతూ క్రాష్ బారియర్ ను ఢీకొట్టాడు. దీంతో కారు అద్దంలో నుంచి క్రాష్ బారియర్ పది మీటర్ల వరకు దూసుకెళ్లింది. క్రాష్ బారియర్లోనే కారు ఉండిపోయింది. ప్రమాదంలో కితాబిలీ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని సిబ్బందితో బయటకు తీశారు. సమాచారం అందుకున్న సీఐ రాఘవేందర్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు యాచారంలో సామాజిక తనిఖీ నివేదిక సభ

**ఇబ్రహీంపట్నం, మే 19 ( నగరనిజం ) : యాచారం మండల పరిషత్ కార్యాలయంలో నేడు మంగళవారం ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ మండల నివేదిక సభను నిర్వహించనున్నట్లు ఇంఛార్జి ఎంపీడీఓ శైలజ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో ఇటీవల తనిఖీ చేసిందన్నారు. 2024-25 ఏడాదికి సంబంధించి 24 గ్రామాల్లో రూ.6 కోట్లకు పైగా ఉపాధి హామీ పనులు కల్పించినట్లు ఆమె తెలిపారు. చివరగా మండల కేంద్రంలో పూర్తి నివేధికను ఆడిట్ సిబ్బంది వెల్లడిస్తారని తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.**

# ఏజీఆర్ సీ ఫుడ్స్ అండ్ లైవ్ ఫిష్ సెంటర్‌లో అన్ని రకాల లైవ్ ఫిష్ అండ్ సీ ఫుడ్ లభ్యం






కుంట్లూరు / హయత్ నగర్/ మే ,19 ( నగరనిజం ) : కుంట్లూరు నుండి హయత్ నగర్ వెళ్లే దారిలో కోలన్ శివారెడ్డి నగర్ లో ప్రొపరైటర్లు గిరి గౌడ్, అప్పలరాజు, రుద్ర నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏజీఆర్ సి ఫుడ్స్ అండ్ లైవ్ ఫిష్ సెంటర్లో హోల్ సేల్ అండ్ రిటైల్ లో లైవ్ ఫిష్, సీ ఫుడ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గిరి గౌడ్ మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన సీ ఫుడ్స్, లభిస్తాయని లైవ్ ఫిష్ ఎంతో క్వాలిటీతో అమ్మబడతాయని అన్నారు. ముఖ్యంగా మావద్ద లైవ్ ఫిష్ లో బొచ్చ, రవ్వ, కొర్రమీనా, సీ ఫుడ్ లో అయితే వంజరం, పాంప్లెట్, కుయింగా, బొమ్మిడాయి, కట్టి పరిగెలు, సొర చేపలు, లైవ్ పీతలు, రొయ్యలు అన్ని రకాలైన సీ ఫుడ్స్ ఫ్రెష్ గా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఇవన్నీ కూడా ఆంధ్ర గోదావరి నుండి వస్తాయని అన్నారు. అలాగే ఎవరైనా లైవ్ ఫిష్ సీ ఫుడ్ వ్యాపారులు ఆర్డర్ చేస్తే మేమే సప్లై చేస్తామని అన్నారు. తక్కువ ధరకే అందజేస్తామని అన్నారు. మొత్తం మావి నాలుగు బ్రాంచ్ లు ఉన్నాయని ఆంధ్రాలో 3 హైదరాబాదులో ఒకటి ఉందని ఇంకా రానున్న రోజుల్లో మరిన్ని బ్రాంచులు నెలకొల్పుతామని అన్నారు. అయితే ఎవరైనా ఈ వ్యాపారం ప్రారంభించాలనుకుంటే మేము ఈ వ్యాపారం ఎలా చేయాలి, మెయింటినెన్స్ ఎలా చేయాలి మెటీరియల్, వర్కర్లను అందించి వ్యాపారం ఎలా అభివృద్ధి చేయాలో అవగాహన కల్పిస్తామని అన్నారు. ఎవరైనా కష్టమర్లు చేపలు కావాలనుకుంటే ఇక్కడికి వచ్చి తీసుకోవచ్చని మేమే కోసి అందజేస్తామని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మా లైవ్ ఫిష్, సి ఫుడ్స్ రుచి చూడాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9177221500, 9032418965, నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE